

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 210 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం, 30, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# మనుషులా.. మానవ మృగాలా !







డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





మనుషులా మానవమృగాలా

అంతరించిపోతున్న మనుషుల మానవత్వం

మతాల ముసుగులో దాడులు ఎంతవరకు సబబు

బహుజనులు హిందూ మతానికి పనికిరారా

దళితులను ఆలయాల్లోనికి ఎందుకు రానివ్వడం లేదు

అంటిముట్టు అనేది మనిషిలోనే ఉంది దేవునిలో లేదు

కులాలను క్షమించనిది మనుషులా దేవుడా

దేవుడి పేరు చెప్పి దయ్యాల కన్నా ం అధ్వానంగా దాడులు చేస్తున్నారు

ఎక్కడో ఉన్న పరాయి దేశపు వాళ్లు తీవ్రవాదులైతే,మతాల ముసుగులో దాడులు చేసే వాళ్ళు ఎవరు

దాడులే శరణ్యమైతే దేవుడు ఎందుకు

పోలీసుల ముందే కొట్టి చంపుతున్నాక చట్టాల విలువ ఎక్కడ

న్యాయస్థానాలు ప్రజల వైపా ప్రభుత్వాల వైపా

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశంలో మానవ మృగాలను తయారు చేయడం రాజకీయ పార్టీలు తమ వంతుగా భావిస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ ఒక ప్రత్యేకమైన సందర్భంలో హెచ్చరించారు. ఏ రాష్ట్రంలో చూసిన మతాల ముసుగులో ప్రజలను పశువుల కన్నా హీనంగా కొడుతున్నారని అలాంటి దాడులు చేసే బద్మాష్ గాల్లను తయారు చేస్తున్న పార్టీలను నామరూపం లేకుండా చేయాలని పిలుపునిచ్చారు.పోలీసుల ముందే ప్రభుత్వ ఉపాధ్యాయులను దాడులు చేసే స్థాయికి ఆయా పార్టీల నాయకుల ఆగడాలు పెరిగిపోతున్నాయి అంటే దేశంలో పోలీస్ న్యాయస్థానాలు కొనసాగే ఆస్కారం ఉందా అనే అనుమానాలు తీవ్ర స్థాయిలో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.అసలు కైతే హిందూ మతం అంటే ఏమిటి హిందూ మతంలో ఎవరెవరు ఉండాలి ఏ కులాలకు హిందూ మతం ప్రాతినిధ్యం వహించే ఆస్కారం ఉంటుందో దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీకి కాదు కదా నరేంద్ర మోడీ బాబుకు

- మిగతా 2లో..

## ఆర్ఎస్పి కి అండగా ఎంకేపం

డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రాణాలు రక్షించే బాధ్యత ప్రభుత్వానిదే

ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ



3


## నిజాయితీకి దక్కిన బహుమానమా?

మాజీ ఐపీఎస్ సంజీవ్ భట్‌కు మాజీ ఐఏఎస్ హర్ష్ మందిర్ బహిరంగ లేఖ మళ్లీ చర్చనీయాంశం

“సత్యం కోసం నిలబడిన అధికారిని చరిత్ర ఎప్పటికీ మరచిపోదు” -- హర్ష్ మందిర్ లేఖలో భావోద్వేగ వ్యాఖ్యలు

ప్రత్యేక కథనం.. డాక్టర్ బరిగెల శివ ఫౌండర్ & చైర్మన్, జై భీమ్ టీవీ

2



## రైతు ఆశీర్వాద సభ వాయిదా

రైతు భరోసా పంపిణీ తరువాత రైతు ఆశీర్వాద సభ

వరుణుడు కూడా కరుణించడం ఆనందదాయకం

డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

7



## సస్పెన్షన్‌లోనే రిటైర్మెంట్..


ఒక సీనియర్ ఐపీఎస్ అధికారికి జరిగిన పరిణామం పరిపాలనా వర్గాల్లో చర్చ

ప్రభుత్వాలు మారితే అధికారుల పరిస్థితి కూడా మారుతుందా?

విధి నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలకు తర్వాత మూల్యం చెల్లించాల్సి వస్తుందా?

అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి





GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

AIS – IPS – Andhra Pradesh Cadre – Sri P.V.Sunil Kumar, IPS (RR:1993), under suspension – Relief from service on superannuation on 30.06.2026 without prejudice to the disciplinary/criminal proceedings pending against him – Orders – Issued.

GENERAL ADMINISTRATION (SC.C) DEPARTMENT

G.O.RT.No. 1274 Dated: 29-06-2026

Read the following:-

1. G.O.Rt No.440, GA (SC.D) Department, dt.02.03.2025.
2. G.O.Rt.No.464, GA (SC.D) Department, dt. 22.02.2026.
3. G.O.Rt.No.1812, Genl. Admn. (SC.C) Dept., dt.06.10.2025.

****

ORDER:

Sri P.V.Sunil Kumar, IPS (RR:1993) who was placed under suspension by the Government vide G.O. 1st read above, attains the age of superannuation on the afternoon of 30.06.2026. Government have issued a notification on the retirements of certain IPS Officers during the year 2026. Accordingly, Sri P.V.Sunil Kumar, IPS (RR:1993) is due to retire from service, on attaining the age of superannuation.

2. Government, after careful examination of the matter, hereby order that Sri P.V.Sunil Kumar, IPS AP, (RR:1993) shall stand relieved from service on attaining the age of superannuation on the afternoon of 30.06.2026, without prejudice to the disciplinary/criminal proceedings pending against him and subject to the provisions of the All India Services (Death-cum-Retirement Benefits) Rules, 1958 and other rules/orders applicable in this regard.

3. The disciplinary proceedings instituted against the officer before his retirement shall continue and be concluded in accordance with the relevant provisions of the All India Services (Discipline & Appeal) Rules, 1969 and the All India Services (Death-cum-Retirement Benefits) Rules, 1958.

4. The pensionary benefits admissible to the officer shall be regulated in accordance with Rule 16 of the All India Services (Death-cum-Retirement Benefits) Rules, 1958 and other instructions issued by the Government of India from time to time.

(P.T.O)

::2::

5. The Director General of Police, Andhra Pradesh, Mangalagiri, shall take necessary further action accordingly in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

G.SAI PRASAD
CHIEF SECRETARY TO GOVERNMENT


To
Sri P.V.Sunil Kumar, IPS (RR:1993) (through the Director General of Police, Andhra Pradesh).
The Director General of Police, Andhra Pradesh, Mangalagiri.

అమరావతి(జై భీమ్ న్యూస్)

1993 బ్యాచ్ సీనియర్ ఐపీఎస్ అధికారి పి.వి. సునీల్ కుమార్ సస్పెన్షన్‌లోనే సూపర్‌యాన్యుయేషన్‌తో పదవీ విరమణ చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మూడు దశాబ్దాలకు పైగా పోలీసు శాఖలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన సేవా జీవితానికి ఇలాంటి ముగింపు రావడం పరిపాలనా వర్గాల్లో పలు ప్రశ్నలకు దారితీసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆయనపై కొనసాగుతున్న క్రిమినల్, శాఖాపరమైన విచారణలు రిటైర్మెంట్ అనంతరం కూడా కొనసాగనున్నాయి. సంబంధిత నిబంధనల ప్రకారం పెన్షన్, ఇతర పదవీ విరమణ ప్రయోజనాలు కూడా విచారణల ఫలితాలకు లోబడి ఉండనున్నాయి. ఈ పరిణామం నేపథ్యంలో పరిపాలనా వ్యవస్థపై విస్తృత చర్చ జరుగుతోంది. రాజకీయ నాయకత్వం మారినప్పుడు, గత ప్రభుత్వ హయాంలో కీలక బాధ్యతలు నిర్వహించిన కొందరు అధికారులు చట్టపరమైన విచారణలు, శాఖాపరమైన చర్యలను ఎదుర్కొంటున్న ఉదాహరణలు గతంలో కూడా ఉన్నాయని పరిశీలకులు పేర్కొంటున్నారు. అయితే, ప్రతి అధికారి విషయంలో ఆరోపణలు, చర్యలు, విచారణలు ఆయా కేసుల ఆధారంగా భిన్నంగా ఉంటాయని న్యాయ నిపుణులు గుర్తుచేస్తున్నారు. ఏ అధికారి దోషి కాదో, నిర్దోషి కాదో తుది నిర్ణయం న్యాయస్థానాలు మరియు చట్టబద్ధ విచారణల ద్వారానే తెలుతుందని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ ఘటనతో “ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్న అధికారులు ఇంకా ఎందరో ఉన్నారు” అనే చర్చ కూడా మళ్లీ తెరపైకి వచ్చింది. అదే సమయంలో, ప్రజాస్వామ్యంలో చట్టపరమైన ప్రక్రియ, అధికారుల జవాబుదారీతనం,రాజకీయ మార్పుల ప్రభావం వంటి అంశాలపై సమాజంలో విస్తృత చర్చ అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముఖ్యమైన వేదిక అని పేర్కొన్నారు. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్ చేసి, సమగ్రంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ వారపు ప్రజావాణిలో మొత్తం 249 దరఖాస్తులు అందాయి. అందులో రెవెన్యూ శాఖకు 82, మున్సిపల్ శాఖకు 65, హౌసింగ్ శాఖకు 31, ఇతర శాఖలకు సంబంధించి 71 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, గృహాలు, మౌలిక వసతులు, పింఛన్లు, ఇతర ప్రజా సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా వచ్చినట్లు వెల్లడించారు. ప్రతి వినతిని సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, అర్హత ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా సమయానుకూలంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, డీఆర్డీఓ నాగ పద్మజ, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాష్, డీఎస్డీఓ భాగ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చారు.

## నిజాయితీకి దక్కిన బహుమానమా?

**మాజీ ఐపీఎస్ సంజీవ్ భట్‌కు మాజీ ఐఏఎస్ హర్ష్ మందిర్ బహిరంగ లేఖ మళ్లీ చర్చనీయాంశం**

**"సత్యం కోసం నిలబడిన అధికారిని చరిత్ర ఎప్పటికీ మరచిపోదు" -- హర్ష్ మందిర్ లేఖలో భావోద్వేగ వ్యాఖ్యలు**

**ప్రత్యేక కథనం.. డాక్టర్ బరిగెల శివ ఫౌండర్ & చైర్మన్, జై భీమ్ టీవీ**

**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

మాజీ ఐపీఎస్ అధికారి సంజీవ్ భట్‌కు మాజీ ఐఏఎస్ అధికారి, సామాజిక కార్యకర్త హర్ష్ మందిర్ రాసిన బహిరంగ లేఖ మరోసారి దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 2019లో వెలువడిన ఈ లేఖ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా పంచబడుతూ, నిజాయితీగా విధులు నిర్వర్తించిన అధికారుల పరిస్థితి, ప్రజాస్వామ్య వ్యవస్థలో వారి భవిష్యత్తుపై కొత్త చర్చకు దారితీస్తోంది. హర్ష్ మందిర్ తన లేఖలో సంజీవ్ భట్ జైలు జీవితం, ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలు, న్యాయం కోసం సాగిస్తున్న దీర్ఘకాలిక పోరాటాన్ని ప్రస్తావిస్తూ భావోద్వేగంగా స్పందించారు. సత్యం కోసం నిలబడిన ఒక అధికారిని శిక్షించడం కేవలం ఒక వ్యక్తిపై చర్య మాత్రమే కాదని, అధికార వ్యవస్థలో నిజం చెప్పే ధైర్యం చేసే ప్రతి ఒక్కరికీ ఇది ఒక హెచ్చరికగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. లేఖలో సంజీవ్ భట్‌పై జరిగిన చర్యలు, ఉద్యోగం నుంచి తొలగింపు, అనంతరం జైలు శిక్ష వంటి అంశాలను ప్రస్తావిస్తూ,ఆ పరిణామాల వెనుక రాజకీయ ప్రతీకార భావన ఉందని హర్ష్ మందిర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే గుజరాత్ అల్లర్లకు సంబంధించిన తన సాక్ష్యాల కారణంగానే సంజీవ్ భట్ ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, రాజ్యాంగబద్ధ సంస్థలు, దర్యాప్తు సంస్థలు, న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్య వ్యవస్థల స్వతంత్రతపై కూడా ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నిజాయితీ గల అధికారి తన విధి నిర్వహణలో సత్యం కోసం నిలబడితే అతనికి ఎదురయ్యే పరిణామాలపై దేశం ఆలోచించాలని పిలుపునిచ్చారు. జైలు జీవితం ఎంత కఠినంగా ఉంటుందో తాను సివిల్ సర్వీస్ అధికారిగా ప్రత్యక్షంగా చూసిన అనుభవాన్ని గుర్తు చేస్తూ, సంజీవ్ భట్ ఎదుర్కొంటున్న శారీరక, మానసిక వేదనను హర్ష్ మందిర్ తన లేఖలో వివరించారు. అయినప్పటికీ, ఒకరోజు న్యాయం తప్పకుండా జరుగుతుందని, సంజీవ్ భట్ స్వేచ్ఛగా బయటకు వస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ లేఖ ప్రస్తుతం మళ్లీ వైరల్ కావడంతో దేశవ్యాప్తంగా నిజాయితీగా పనిచేసిన అధికారులకు రక్షణ ఉందా? సత్యం కోసం నిలబడే అధికారులకు వ్యవస్థ అండగా నిలుస్తుందా? అనే ప్రశ్నలు మరోసారి ముందుకు వస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు, రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రత, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం వంటి అంశాలపై విస్తృత చర్చ అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గమనిక: ఈ కథనంలో ప్రస్తావించిన ఆరోపణలు, అభిప్రాయాలు హర్ష్ మందిర్ తన బహిరంగ లేఖలో వ్యక్తం చేసినవే. సంబంధిత అంశాలపై గతంలో న్యాయపరమైన ప్రక్రియలు జరిగాయి; వివిధ పక్షాల అభిప్రాయాలు, న్యాయస్థానాల తీర్పులు కూడా ఈ విషయానికి సంబంధించిన చర్చలో భాగంగా ఉన్నాయి.

## మూడేళ్ల బాలికపై అత్యాచారం

**నిందితుడికి మరణశిక్ష విధింపు**

**ముంబై,జూన్29(జై భీమ్ న్యూస్):**

మూడేళ్ల బాలికపై హత్యాచారానికి పాల్పడ్డ 65 ఏళ్ల వ్యక్తికి పుణెలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టు మరణ శిక్ష విధించింది. ఈ కేసు అత్యంత అరుదైనదని అడిషనల్ జడ్జి ఎస్ఆర్ సాలంఖే అభిప్రాయపడ్డారు. అత్యంత పాశవిక చర్యకు పాల్పడ్డ నిందితుడు భిమ్‌రావ్ కాంబ్లేకు మరణ శిక్ష విధించక తప్పదని అన్నారు. గతంలోనూ పలు నేరాలు చేసిన చరిత్ర భీమ్‌రావ్‌ది అని పేర్కొన్నారు. ఈ కేసులో కోర్టు భీమ్‌రావ్‌ను జూన్ 25న దోషిగా తేల్చింది. తాజాగా శిక్ష ఖరారు చేసింది. మే 1న జిల్లాలోని భోర్ తెహసిల్‌లోని నస్రాపూర్ గ్రామంలో నిందితుడు దారుణానికి ఒడిగట్టాడు. చిన్నారికి మాయమాటలు చెప్పి పసువుల షెడ్డులోకి తీసుకెళ్లి దారుణానికి పాల్పడ్డాడు. చిన్నారి మృతదేహాన్ని షెడ్డులో గుర్తించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసిన అనంతరం పోలీసులు నిందితుడిని అదుపులో తీసుకున్నారు. గతంలోనూ నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.

# మనుషులా మానవమృగాలా

మొదటి పేజీ తరువాయి

కూడా తెలవదని దేశ ప్రజలకు అర్థమయిపోతుందన్నారు.ఇతర మతాల్లోనికి మారితే దేశ పౌరసత్వం రద్దైపోతుందంటూ, కులాలు మార్చబడతాయంటూ తీవ్రంగా భయభ్రాంతులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం,హిందూమతంలోనికి దళితులను గిరిజనులను బహుజనులను ఎందుకు రానివ్వడం లేదంటూ ప్రధానంగా హిందూ సాంప్రదాయాలకు ముఖ్యమైన పండుగలు జరుగుతున్న సందర్భంలో దేశవ్యాప్తంగా ప్రజలందరూ హిందూ దేవాలయాల్లోకి వెళ్లి దేవుళ్లను పూజించుకునే సందర్భాల్లో పలానా కులస్తులు మాత్రమే ఆలయాల్లోకి అనుమతించబడతారంటూ వేల సంఖ్యలో లక్షల సంఖ్యల్లో కోట్ల సంఖ్యల్లో ఆలయాల్లోనికి వస్తున్న భక్తులను విపరీతంగా కొడుతూ దాడులు చేస్తూ ఆలయ ద్వారముల లోనకు రానివ్వకుండా అడ్డుపడుతూ కొన్ని చోట్లల్లో ప్రాణాలు తీస్తూ మరికొన్ని చోట్లలో మహిళలను మానభంగాలు చేస్తూ ఇంకొన్ని చోట్లలో దేవాలయాలలో చోరీలకు పాల్పడుతూ దేవుని పేరు చెప్పి దయ్యాల కన్నా అధ్వానమైన పనులు చేస్తూ ఉన్నోళ్లంతా దైవ భక్తులమని చలామణి అవుతుండడం దేశద్రోహుల్లాంటి నేరమని హెచ్చరించారు.ప్రస్తుతం దేశంలో దేవుని ఆలయాలలో విలువైన దైవ సొమ్మును దోచుకునే స్థాయికి దైవభక్తి పెరిగిపోయిందని అలాంటి భక్తిని పసిగడుతున్న ప్రజల మనసును దారి మళ్ళించడానికి బయటి దేశం పేరు పురాతన రాజకీయ నాయకుల పేర్లు ప్రస్తావిస్తూ సిగ్గుమాలిన తనానికి పాల్పడుతున్నారని ఎద్దేవ చేశారు.ఈ దేశంలో ఎవడు బతకాలో ఎవడు బ్రతుకకూడదో నిర్ధారించే స్థాయికి దారిగుంట తిరిగే చిల్లర మూకలు, గంజాయి డ్రగ్స్ తింటూ మహిళలను వేధించే కిరాతక మనుషులు చదువు, జ్ఞానం లేకుండా,చిల్లర దొంగతనాలకు ఎగబడుతూ ఊసరవెల్లి రంగుల్లాగా పార్టీలు పార్టీ జెండాలు మతాలు, మతాల స్వభావాలు మార్చే వ్యక్తులే ఈ దేశంలో ఎవరు ఉండాలో ఎవరు ఉండకూడదు తెలిపే స్థాయికి వస్తే,దేశానికి అతి ప్రాముఖ్యమైన భారత రాజ్యాంగం న్యాయస్థానం చట్టం ఇవన్నీ ఎందుకు అంటూ మతాలను ఆసరా చేసుకుని దాడులు చేసే మూర్ఖులు గమనించాలని గుర్తు చేశారు.బిజెపి ప్రభుత్వం మూడోసారి గెలిచాక దేశంలో చట్టాలను న్యాయస్థానాలను పక్కనపెట్టి బిజెపికి చెందిన మనుషులు మాత్రమే దేశంలో బతకాలనే తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని హెచ్చరించారు.మతం అనే మారణాయుధం మనుషుల ప్రాణాలను ఎంత సునాయాసంగా గాల్లో కలుపుతుందో దేశంలో జరుగుతున్న దాడులను చూస్తుంటే భారతదేశ ముఖచిత్రం తీవ్రంగా బాధపడుతూ ఏడుస్తుందని గుర్తు చేశారు.చట్టపరిధిగా ఎన్నుకోబడిన రాజకీయ నాయకులను కూడా రాళ్లతో దాడి చేసే సంస్కృతిని పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలను ఏ విధంగా అర్థం చేసుకోవాలో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.అధికారం ఉంది కదా అని ఇతర పార్టీలను ఇతర మతస్తులను ఇతర కులస్తులను ఇతర జాతులను అంధకారంలోనికి నెడుతూ కుట్రపూరితమైన దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తూ ఇదే హిందూ మతం ఇదే దేశభక్తి ఇదే బిజెపి ప్రభుత్వం లక్ష్యమని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలనుకుంటే భారత రాజ్యాంగంలోని హక్కులను చూపిస్తూ పార్లమెంటులో చట్టం తీసుకురండి అంటూ ఎగతాళి చేశారు. సరిగ్గా ఏడవ తరగతి పాసవ్వని నేతలంతా,పదవ తరగతి వ పాసవ్వని నేతలంతా ముఖ్యమంత్రిగా చలామణి అవుతున్నారని హేళన చేశారు.ఉన్నత చదువు కలిగి పరిజ్ఞానవంతులైన మేధావులు బిజెపి పార్టీకి అనుబంధంగా ఉంటున్నప్పటికిని అణిచివేయబడుతున్నారని వాళ్ల ప్రభావం హిందూ మతంలో జాడా పత్తా కనబడడం లేదని గుర్తు చేశారు.అసెంబ్లీలో అంబర్లు తినేవాళు ్ల,పార్లమెంటులో తంబాకుల బుక్కే వాళు ్ళ,విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్ పంచేవాళ్ళు దేశవ్యాప్తంగా దుబారా పరిస్థితులను తయారు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.దేశ ప్రజలను ప్రశాంతంగా బతకనివ్వకుండా దాడులు చేస్తున్న వ్యక్తులపై కేసులు గట్టి కటకటాల్లోనికి పంపించాల్సిన ప్రభుత్వాలు కొన్ని చోట్ల పోలీస్ అధికారులను సెక్యూరిటీగా పెట్టుకుని మరీ దాడులు కొనసాగిస్తున్నారని ఇదంతా దేశంలో ఏ చట్టంలోని పాలనో అర్థం కాక దేశ జనాలు సతమతమవుతున్నారన్నారు.

**దాడులను ప్రేరేపించే హక్కులు ఎక్కడివి..**

ప్రభుత్వాలు అధికారంలో ఉన్నంత మాత్రాన ప్రజలపై నేరుగా దాడులు చేసే హక్కులు లేవని వాటిని ప్రభుత్వాలు స్పష్టంగా అర్థం చేసుకోవాలన్నారు.ప్రజాస్వామ్య వాదులను సైతం ఇరకాటంలో పడేస్తూ రాజకీయ మత్తును పెంపొందించబడే విధంగా రాజకీయవాదులు రాజకీయ అనుకూల వర్గాలను రెచ్చగొడుతూ ప్రజాస్వామ్య వాదులపై దాడులు చేయించడం ప్రభుత్వాలు చేస్తున్న విలువ తక్కువ పనిగా పేర్కొవాల్సి వస్తుందన్నారు.కొన్ని రాష్ట్రాల్లో ప్రజల ప్రాణాలనే కాకుండా ప్రజల ఇండ్లను స్వయంగా కూల్చివేస్తుండగా న్యాయస్థానాలు చట్టాలు ప్రభుత్వ యంత్రాంగాలు కనీసం వాటికి రక్షణగా నిలువ లేకపోవడం దేశంలో కరుడుగట్టిన కుట్రపూరితమైన దాడులు పెద్ద స్థాయిలో పెరిగిపోవడానికి బలమైన కారణాలుగా పేర్కొన్నారు.ఒకవైపు అన్ని రాష్ట్రాలను రాజకీయ వశం చేసుకోవడం కోసం ఇతర పార్టీలను కూల్చివేస్తూ ఇతర పార్టీలోని నాయకులను బలవంతంగా కేంద్ర ప్రభుత్వ పార్టీలోనికి తీసుకుంటూ ఇతర పార్టీలలో రాజకీయ వ్యతిరేక శక్తులుగా ఎదిగినటువంటి నాయకులను బిజెపి పార్టీలోకి తీసుకొని దేశం అంతా రాజకీయ స్వార్థాన్ని రాజకీయ దాడులను మతస్వార్థాలను పెంపొందించడం కోసం బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని హెచ్చరించారు.ప్రజలు ఎలా బతకాలో ప్రజలు ఎలా జీవించాలో ప్రజలకు ఏం అవసరమో ప్రజల నిత్యావసరాల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో ప్రజల జీవన విధానం ఏ విధంగా మెరుగుపరచబడాలో వాటన్నిటిపై ఏ ఒక్క రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రభుత్వం కనీసం దృష్టి పెట్టకపోవడం ప్రజలపై ప్రభుత్వాలకు కనికరం లేని విశ్వాసాన్ని కనపరుస్తున్నట్లుగా ఉందన్నారు.ప్రభుత్వాలను ప్రశ్నిస్తే దేశద్రోహులైతే మహిళలను మానభంగం చేస్తూ,రాక్షసుల కన్నా హీనంగా ప్రవర్తిస్తున్న వ్యక్తులను ఏమనాలో ప్రభుత్వాలు గమనించాలన్నారు.దేశవ్యాప్తంగా ప్రభుత్వాలన్నీ ప్రజాస్వామ్య పరిపాలనలో భాగంగా ప్రజల కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే ఆశలు దేశ ప్రజల్లో 90 శాతం నశించిపోయిందని గుర్తు చేశారు.అన్ని రాష్ట్రాల్లో బిజెపికి వ్యతిరేకమైన ప్రజలను బిజెపికి వ్యతిరేక పార్టీలను చిత్తుచిత్తుగా నాశనం చేస్తూ బిజెపికి అనుకూలమైన పార్టీలు ఎన్ని పొరపాట్లు చేసిన ఎన్ని ప్రజా వ్యతిరేక విధానాలను పాటించిన ఎంతమంది అసాంఘిక శక్తులను పెంచి పోషించిన ఎంతమంది ప్రజల ప్రాణాలు తీసిన ఎంత మంది ప్రజల ఇండ్లను కూల్చివేసిన ఎంతమంది రాజకీయ నాయకులపై దాడులు చేయించిన ఎంతమంది మహిళలను మానభంగాల రూపంలో నాశనం చేసిన పట్టింపు లేని విధంగా ప్రవర్తిస్తుండడం ప్రపంచంలో కెల్లా ఏ చట్టంలోని రాజకీయాన్ని భారతదేశ పాలకులు పాటిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.ప్రపంచంలోకెల్లా అతి గొప్ప దేశమని ప్రగల్భాలు పలుకుతున్న నేతలంతా దేశంలో జరుగుతున్న దాడులు బిజెపి పార్టీ సొంత హక్కుల భావిస్తే ఎలా అంటూ సూటిగా నిలదీశారు.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధివిధానాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడంలో ప్రజల జీవితాలను అంధకారంలోనికి నెట్టివేయడంలో పూర్తిస్థాయిలో పని చేస్తున్నట్లుగా ప్రభుత్వాల తీరు స్పష్టంగా తెలియజేస్తోంది అన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం నడుస్తుండగా భారతదేశంలో ప్రత్యేకమైన యుద్ధం తలపెడుతున్నట్లుగా బిజెపి ప్రభుత్వం ప్రజల జీవితాలను నాశనం చేస్తుందని పేర్కొన్నారు.దేశంపై ఇతర దేశం దాడులు చేయడం యుద్ధ వాతావరణాన్ని ప్రేరేపించినట్లుగా తలపించినట్లుగా అవుతుంది గాని భారతదేశాన్ని గమనించినప్పుడు దేశాన్ని పాలిస్తున్న పాలకులే దేశంలోని ప్రజలపై యుద్ధాలను ప్రేరేపిస్తున్నారని దాడులు చేయిస్తున్నారని ప్రజల ప్రాణాలు తీయిస్తున్నారని మతాలను చెల్లాచెదరగొడుతున్నారని కేవలం వాళ్ల స్వార్థపూరితమైన రాజకీయాలను బలపరుచుకోవడం కోసం మాత్రమే దేశంలోని ప్రజల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వాలు చెప్పినట్టు మాత్రమే వినే విధంగా పార్లమెంటు చట్టాలను న్యాయస్థాన చట్టాలను పోలీస్ శాఖల చట్టాలను తమ వైపుగా మలుచుకుంటూ తమకు అనుకూలంగా తీర్చిదిద్దుకుంటున్నారని సూటిగా నిలదీశారు. ప్రజల విశ్వాసంతో సంబంధం లేకుండా చట్టాల హక్కులతో సంబంధం లేకుండా న్యాయస్థానాల హక్కులతో సంబంధం లేకుండా పార్లమెంటులోని చట్టాలను చట్ట విరుద్ధంగా మార్చుకుంటూ దేశాన్ని పూర్తిస్థాయిలో విధ్వంసం చేస్తున్నారని హెచ్చరించారు.మన దేశానికి జాతీయ ఎన్నికల కమిషనర్ గా పని చేస్తున్న అధికారి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కాళ్లకు దండం పెడుతూ ఎంతటి స్వయంకృతాపరాధాన్ని పాటిస్తున్నాడో సోషల్ మీడియా చాలా స్పష్టంగా వెల్లడిస్తుందన్నారు.దేశాన్ని దేశ భవిష్యత్తును దేశ ఉనికిని రాజకీయ నాయకులకు తాకట్టుపెట్టే జాతీయ ఎన్నికల కమిషనర్ ను ప్రపంచ దేశాల్లో ఎక్కడ చూసి ఉండమని గుర్తు చేస్తూ.దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం చాలా రాష్ట్రాల్లో బిజెపి నేతలే కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారని అందులో భాగంగానే తమిళనాడు రాజకీయాల్లో మాజీ ఐపీఎస్ అధికారి తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నమలై పార్టీని వీడి కొత్త పార్టీతో రాష్ట్రంలోనే కాకుండా దేశ ప్రజలకు ఒక బలమైన సందేశాన్ని ఇచ్చారని గుర్తు చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విరుచుకుపడుతూ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాడుతూ సామాన్య ప్రజల పట్ల నిలబడుతున్నారని తనపై కక్షపూరితమైన ధోరణిని ప్రదర్శించడం దేశ ప్రజలు తెలుగు ప్రజలు గమనిస్తున్నప్పటికిని కారణం లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తన వ్యక్తిగత భద్రతను తగ్గించి ప్రభుత్వ పెద్దలకు ఉంటున్నటువంటి కుసంస్కార బుద్ధిని బయట పెట్టుకున్నారని హెచ్చరించారు.

**నాయకులే నయవంచకులు..**

రాజకీయ పార్టీలను నడిపిస్తున్న నాయకులు ప్రజాప్రతినిధులు నయవంచకులుగా మారిపోయి వాళ్లకు అనుబంధంగా జీవిస్తున్న వ్యక్తులను మనుషుల రూపంలోని మానవ మృగాలను తయారు చేస్తూ ఇతర వ్యక్తుల పైకి,ఇతర పార్టీల మనుషులపై ఉసిగొల్పుతూ దాడులు చేయిస్తున్నారని అదంతా కేవలం వాళ్ళ రాజకీయ భవిష్యత్తును నిలబెట్టుకోవడం కోసమే అంటూ ఘాటుగా స్పందించారు.ఏ రాష్ట్రంలో చూసిన ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయపరంగా ఎదుగుదలను పెంపొందించుకోవాలని భావించే రాజకీయ నాయకులు పూర్తిగా తగ్గిపోతున్నారని గుర్తు చేశారు.రాజకీయ నాయకుల నయవంచనలో భాగంగా మొదట ప్రతిపక్ష నేతలపై దాడులు చేయిస్తూ కక్షపూరితమైన కేసులు పెట్టి వాళ్ళ ఆస్తులపై వాళ్ళ కుటుంబ సభ్యులపై విపరీతమైన అణచివేతను ప్రదర్శిస్తూ, ఒక్క మాటలో చెప్పాలంటే వాళ్ళ అనుచర వర్గాలను కూడా పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేస్తే గాని వాళ్ళ రాజకీయ భవిష్యత్తు శాశ్వతంగా నిలదొక్కుకోలేదనే దిగజారుడు పద్ధతులను పాటిస్తున్నామన్నారు.దానితో ఆగకుండా రాజకీయ స్వార్థంతో రాజకీయ మృగాల్లాగా ప్రజలను పీక్కుతింటూ వేలకోట్ల రూపాయలు సంపాదిస్తూ రాజకీయం అంటేనే పైసా సంపాదన పైస సంపాదన అంటేనే రాజకీయం అనే విధంగా చెలరేగిపోతూ వ్యక్తిగతంగా సంపాదించుకుంటున్న వేల కోట్ల రూపాయలను రాజకీయంలో కలకాలం నిలదొక్కుకోవడానికి వాడుకుంటున్నారని హెచ్చరించారు.అదే సందర్భంగా మనుషులను మానవ మృగాలుగా తయారు చేస్తూ రాజకీయ నాయకులను వ్యతిరేకిస్తున్న వ్యక్తులపై, వ్యతిరేకిస్తున్న ప్రజాస్వామ్య వాదులపై,రాజకీయ నాయకులను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష పార్టీలపై,రాజకీయ నాయకుల ఆగడాలపై వ్యతిరేక వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయిస్తూ రాజకీయ చరిత్ర హీనతను కనపరుస్తున్నారని అలాంటివాళ్లు రాజకీయాలలో ఎంతో కాలం నిలబడరున్న సంగతిని మర్చిపోవద్దన్నారు.ప్రతి మనిషిలో దైవ స్వరూపాన్ని చూసుకోవాలని దేవుని సిద్ధాంతాన్ని పాటిస్తున్న మనుషులు దైవరూపంలోని మానవత్వాన్ని మానవ రూపంలోని మానవ మృగాలుగా తయారవుతున్నారని దేశంలో ఏ రాష్ట్రంలో చూసిన మానవ మృగాల దాడులు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని హెచ్చరించారు.ప్రతి రాష్ట్రంలో జరుగుతున్న ప్రత్యక్ష దాడులు ప్రపంచ దేశాలను నివ్వెర పరిచేలా ఆశ్చర్యపరిచేలా చేస్తున్నప్పటికీ భారత దేశ పాలకులు మానవ మృగాల్లోని దాడులను మాత్రం నియంత్రించలేకపోతున్నారని పైగా ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వాల నాయకులు కూడా ప్రత్యక్షపు దాడులకు ఎగబడుతున్నారని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## అయోధ్య విరాళాల దుర్వినియోగం

**8మంది నిందులకు 14రోజుల రిమాండ్**

**లక్నో,జూన్29(జై భీమ్ న్యూస్):**

అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయిన ఎనిమిది మంది నిందితులకు ప్రత్యేక అవినీతి నిరోధక న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో వారు జులై 13 వరకు జైలులోనే ఉండనున్నారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నందున నిందితులను జ్యుడీషియల్ కస్టడీలో ఉంచాల్సిన అవసరముందని పోలీసులు కోర్టుకు వివరించడంతో.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది న్యాయస్థానం. ఈ కేసులో రామశంకర్ అలియాస్ తిన్నూ యాదవ్ సహా అవినాశ్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణెశిశ్ పాండే, రామ్‌శంకర్ మిశ్రా, సుభాశ్ శ్రీవాస్తవ్‌లు నిందితులుగా ఉన్నారు. వీరంతా రామాలయానికి వచ్చిన విరాళాల నగదు, విలువైన వస్తువుల లెక్కింపు, నిర్వహణ బాధ్యతల్లో పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇప్పటికే నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(ఎస్ఐటీ).. సుమారు రూ.79.85 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. నిందితులు ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో వారి ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు అకౌంట్లు, ఆస్తుల వివరాలను అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఈ కేసులో కొందరు బ్యాంకు ఉద్యోగుల పాత్ర కూడా ఉందనే అనుమానంతో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టినట్టు తెలుస్తోంది. దీంతో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలి: మంద కృష్ణ మాదిగ

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో యాదాద్రి భువనగిరి జిల్లా దండోరా ప్రధాన నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న ఉద్యమ కార్యక్రమాలు, సంస్థ బలోపేతం,భవిష్యత్ కార్యాచరణపై నాయకత్వం మంద కృష్ణ మాదిగ గారికి వివరించింది. నాయకుల అభిప్రాయాలను ఆసక్తిగా విన్న ఆయన, ఉద్యమ స్ఫూర్తిని గ్రామస్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మాట్లాడిన మంద కృష్ణ మాదిగ , జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని నాయకత్వానికి సూచించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ లక్ష్యాలు, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇంజి. వెంకటస్వామి మాదిగ, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు



మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దళిత,గిరిజన జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి






**ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయ ముట్టడి విజయవంతం**

**అడిషనల్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న దళిత, గిరిజన జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని సమాచార పౌర సంబంధాల శాఖ (ఐ అండ్ పీఆర్) కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కట్కూరి మల్లేష్, ఆరెల్లి మల్లేష్, కాదెపురం గంగయ్యలు ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్ బి.ఎస్. జగన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పనిచేస్తున్న దళిత, గిరిజన జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు, ఆరోగ్య కార్డులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక జిల్లాల్లో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారులు (డీపీఆర్‌వోలు) గుర్తింపు కార్డుల మంజూరులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారి పనితీరును మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని నాయకులు అడిషనల్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రంపై స్పందించిన అడిషనల్ డైరెక్టర్ బి.ఎస్. జగన్ మాట్లాడుతూ, దళిత, గిరిజన జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, డీపీఆర్‌వోలకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుంటోళ్ల వెంకటస్వామి, ఎల్లా సంతోష్, కుషనపల్లి సహ కుమార్, ఆవునూరి సంపత్, ఈదునూరి జయపాల్, రేవెల్లి తిరుపతి, వెంకన్న, ఎడపాక సురేష్, బొడ్డు శివ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్పి కి అండగా ఎంకేఎం

**డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రాణాలు రక్షించే బాధ్యత ప్రభుత్వానిదే**

**ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

మాజీ ఐపీఎస్ అధికారి,సీనియర్ నాయకుడు,బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సెక్యూరిటీ తగ్గించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి, హోంమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఇటీవల ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసులు లేదా స్పష్టమైన కారణాలు తెలియజేయకుండా పోలీసు అధికారులు ఫోన్ ద్వారా డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సెక్యూరిటీ తొలగిస్తున్నట్లు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తిరిగి అప్పగించాలని ఆదేశించడం దారుణమని లేఖలో పేర్కొన్నారు. డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రస్తుతం ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నందుకే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఎమ్మార్పీఎస్ అభిప్రాయపడింది. 1995లో ఐపీఎస్ అధికారిగా సేవలు ప్రారంభించిన ప్రవీణ్ కుమార్ 26 సంవత్సరాల పాటు దేశానికి సేవలందించారని, అనంతపురం, కరీంనగర్ జిల్లాల్లో ఎస్పీగా పనిచేసిన సమయంలో చట్టవ్యతిరేక శక్తులను అణచివేసి పలుమార్లు ప్రాణహాని ఎదుర్కొన్నారని లేఖలో గుర్తు చేశారు. 2003లో తండ్రి అనారోగ్య సమయంలో, అలాగే కరీంనగర్‌లో ఎస్పీగా పనిచేసిన సమయంలో ఆయనపై హత్యాయత్నాలకు కుట్రలు జరిగినట్లు అప్పటి పోలీసు అధికారులు ధృవీకరించారని పేర్కొన్నారు. 2012 తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శిగా పనిచేసి వేలాది మంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజినీర్లు, పైలెట్లు, విదేశీ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేశారని తెలిపారు. 2019లో గురుకులాల కార్యదర్శిగా ఉన్న



సమయంలో కూడా దామోదర సంజీవయ్య భవన్‌లోని కార్యాలయం వద్ద ఆయనపై కుట్ర జరిగినట్లు పోలీసు అధికారులు గుర్తించి అప్రమత్తం చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఆయనకు జడ్ కేటగిరీ సెక్యూరిటీతో పాటు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని కల్పించిందని, అప్పటి ఇంటెలిజెన్స్ నివేదికల్లో ఆయన కుటుంబ సభ్యులకు కూడా ప్రాణహాని ఉందని ప్రస్తావించినట్లు లేఖలో పేర్కొన్నారు. 30 సంవత్సరాల పోలీసు సేవ అనంతరం అకారణంగా సెక్యూరిటీ తొలగించడం వల్ల ఆయన ప్రాణాలను ప్రభుత్వమే ప్రమాదంలోకి నెడుతున్నట్లవుతుందని మంద కృష్ణ మాదిగ వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన అధికారులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, రాజకీయ కక్షతో భద్రత తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.

**డిమాండ్లు:**

– డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కల్పించిన సెక్యూరిటీ, బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తొలగించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి.

– ప్రవీణ్ కుమార్, ఆయన కుటుంబ సభ్యులకు ఏదైనా హాని జరిగితే ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మార్పీఎస్ హెచ్చరించింది.

– రాజకీయ కుట్రలో భాగంగా సెక్యూరిటీ తొలగించే ప్రయత్నాలు చేస్తే ఎమ్మార్పీఎస్ సహించే ప్రసక్తే లేదని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ ఫోకస్..

**ఎస్ఐఆర్ వార్ రూమ్‌ను పరిశీలించిన టీపీసీసీ కోఆర్డినేటర్లు, డీసీసీ అధ్యక్షుడు**





**హనుమకొండ, 29 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయడంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో హనుమకొండ బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎస్ఐఆర్ వార్ రూమ్‌ను సోమవారం టీపీసీసీ పార్లమెంట్ కోఆర్డినేటర్ నజీర్, అసెంబ్లీ కోఆర్డినేటర్ పల్లె శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, డా. శ్రీగోదా విష్ణు రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిపై వారు సమీక్ష నిర్వహించారు. వార్ రూమ్‌లో ఏర్పాటు చేసిన పర్యవేక్షణ విధానం, బూత్ స్థాయిలో జరుగుతున్న సమన్వయం, ఓటర్ల వివరాల సేకరణ, దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలపై అధికారులు, పార్టీ ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని మొత్తం 244 బూత్‌లకు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లతో (బీఎల్ఏలు) ప్రతిరోజూ ప్రత్యక్షంగా సమన్వయం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బూత్‌లో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు సేకరించి వార్ రూమ్‌కు చేరవేస్తున్నట్లు వివరించారు. అందిన సమాచారాన్ని పరిశీలిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. కొత్తగా ఓటరు జాబితాలో చేరాల్సిన యువత, చిరునామా మారిన వారు, ఇతర సవరణలు అవసరమైన వారికి అవసరమైన సహాయం అందిస్తూ దరఖాస్తులను సకాలంలో పూర్తి చేయిస్తున్నట్లు వెల్లడించారు. టీపీసీసీ కోఆర్డినేటర్లు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హ పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా బీఎల్ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో సహకరించాలని సూచించారు. డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్ రూమ్ నిర్వహణ, బూత్ స్థాయిలో జరుగుతున్న సమన్వయాన్ని టీపీసీసీ నాయకులు అభినందించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా కీలకమని, ప్రతి అర్హ ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఓటు హక్కు పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# భీమారం జడ్పీహెచ్ఎస్‌లో 150 మంది విద్యార్థులకు పీటీ యూనిఫాంల పంపిణీ




**హసన్‌పర్తి, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అభ్యసిస్తున్న 150 మంది విద్యార్థులకు సుమారు రూ.60 వేల విలువైన ఫిజికల్ ట్రైనింగ్ (పీటీ) యూనిఫాంలను సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సమీకరించిన యూనిఫాంలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీటీ యూనిఫాంలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమైక్యతా భావం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు క్రీడా కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రతి బుధవారం, శనివారం విద్యార్థులందరూ తప్పనిసరిగా పీటీ యూనిఫాం ధరించి పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయులు సంయుక్త దేవి, చేరాలు తిరుపతి, మస్రత్ బేగం, ఆంజనేయదేవి తదితరులు పాల్గొన్నారు. దాతల సహకారంతో విద్యార్థులకు పీటీ యూనిఫాంలు అందించడం అభినందనీయమని పలువురు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్: 40 సెం.మీ పరిమాణం, 4.5 కిలోల బరువున్న రెండు భారీ కిడ్నీలకు విజయవంతంగా శస్త్రచికిత్స

**బెంగళూరు జై భీమ్ న్యూస్ జూన్ 29 :**



మెడికవర్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ మహాదేవ్ దేశాయ్, డాక్టర్ దిలీప్‌ల నేతృత్వంలోని నిపుణులైన వైద్యుల బృందం ఒక అరుదైన, అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. 47 ఏళ్ల రోగికి చెందిన అసాధారణంగా పెద్దగా ఉన్న రెండు కిడ్నీలను సురక్షితంగా తొలగించారు. ఆ రోగి గత 12 ఏళ్లుగా ఆటోసోమల్ డామినెంట్ పాలీసిస్టిక్ కిడ్నీ డిసీజ్ (ఎడిపికెడి) అనే అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతూ ఉండేవాడు మూత్రపిండాలు చివరి దశలో (ఎండ్-స్టేజ్ రీనల్ ఫెయిల్యూర్) ఉండటంతో, గత రెండేళ్లుగా క్రమం తప్పకుండా హీమోడయాలసిస్ చేయించుకుంటున్నారు. ఈ వ్యాధి వారి కుటుంబంలో కూడా ఉంది, రోగి సోదరుడు కూడా ఇదే వ్యాధితో మరణించారు. గత కొన్ని నెలలుగా, రోగికి పదేపదే కిడ్నీ సిస్ట్‌ల ఇన్ఫెక్షన్లు, సిస్ట్‌ల నుండి రక్తస్రావం, అధిక జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. అనేక మందులతో చికిత్స చేసినప్పటికీ ఇన్ఫెక్షన్ అదుపులోకి రాకపోవడంతో శస్త్రచికిత్స అవసరమైంది. మెడికవర్ హాస్పిటల్ యూరాలజీ విభాగానికి చెందిన డాక్టర్ దిలీప్ మరియు అతని బృందం అత్యంత క్లిష్టమైన ద్వైపాక్షిక నెఫ్రెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో మూత్రపిండాలను తొలగించిన తర్వాత రోగికి తీవ్రమైన అల్ప రక్తపోటు (హైపోటెన్షన్) ఏర్పడినప్పటికీ, వైద్యుల బృందం ముందస్తు సన్నాహాలతో దానిని సమర్థవంతంగా నియంత్రించింది. పలుమార్లు రక్తమార్పిడి మరియు మూడు రకాల వాసోప్రెసర్ మందుల సహాయంతో రోగి పరిస్థితిని స్థిరీకరించారు. శస్త్రచికిత్స సమయంలో తొలగించిన ప్రతి మూత్రపిండం సుమారు 40 సెం.మీ. పొడవు మరియు 4.5 కిలోల కంటే ఎక్కువ బరువు ఉంది. ఇది సాధారణ మూత్రపిండం పరిమాణం (9--12 సెం.మీ.) మరియు బరువు (125--175 గ్రా.) కంటే చాలా రెట్లు పెద్దది. మూత్రపిండాల లోపలి భాగం పూర్తిగా అనేక తిత్తులతో (సిస్ట్‌లతో) నిండి ఉంది, మరియు వాటిలో రక్తస్రావం కూడా కనిపించింది. ఈ విషయంపై డాక్టర్ మాధవ్ దేశాయ్ మాట్లాడుతూ, "ఎడిపికెడి రోగులలో ఇన్ఫెక్షన్, రక్తస్రావం లేదా తీవ్రమైన నొప్పి వంటి సమస్యలు తలెత్తినప్పుడు, ప్రాణాలను కాపాడటానికి సకాలంలో చికిత్స మరియు అవసరమైతే శస్త్రచికిత్స చేయడం అత్యంత ముఖ్యం. ఇటువంటి అరుదైన మరియు క్లిష్టమైన కేసులను విజయవంతంగా నిర్వహించడానికి బహుళ విభాగాల సమన్వయం చాలా అవసరం," అని అన్నారు. తన కెరీర్‌లో ఇలాంటి కేసు ఇదే మొదటిదని డాక్టర్ దిలీప్ అన్నారు. అంతేకాకుండా, ఒక వైద్యుడికి తన కెరీర్‌లో ఇలాంటి కేసు జీవితంలో ఒక్కసారే వస్తుందని, దానిని మెడికవర్ హాస్పిటల్ బృందం విజయవంతంగా నిర్వహించిందని ఆయన తెలిపారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్స, మెడికవర్ హాస్పిటల్‌లోని అత్యాధునిక వైద్య సౌకర్యాలకు మరియు నిపుణులైన వైద్యుల నైపుణ్యానికి మరో మైలురాయి అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## ఎలక్ట్రిక్ స్కూటర్లకు లైసెన్స్ ఎందుకు అవసరం ఉండదు.. ఈ డౌట్ ఎప్పుడైనా వచ్చిందా.?

**ఢిల్లీ జూన్ 29 2026 జై భీమ్ న్యూస్**

భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతోంది. అయితే కొన్ని ఎలక్ట్రిక్ స్కూటర్లను నడపడానికి డ్రైవింగ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ అవసరం లేకపోవడం చాలా మందికి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మరి దీనికి కారణం ఏంటో ఎప్పుడైనా ఆలోచించారా...

**తక్కువ వేగం ఉన్న స్కూటర్లకు లైసెన్స్ అవసరం లేదు**

కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ స్కూటర్లను వాటి వేగం, మోటార్ సామర్థ్యం ఆధారంగా వర్గీకరించింది. కొన్ని స్కూటర్లు "లో-స్పీడ్ ఎలక్ట్రిక్ వాహనాలు" కేటగిరీలోకి వస్తాయి. సాధారణంగా గంటకు 25 కిలోమీటర్ల కంటే తక్కువ వేగంతో ప్రయాణించే ఎలక్ట్రిక్ స్కూటర్లకు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్టీఓ రిజిస్ట్రేషన్ అవసరం ఉండదు. ఇలాంటి వాహనాలను తక్కువ ప్రమాదకర వాహనాలుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. అందుకే వాటికి ప్రత్యేక మినహాయింపులు కల్పించింది.

**ప్రభుత్వం ఈ సడలింపు ఎందుకు ఇచ్చింది?**

దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. కాలుష్యాన్ని తగ్గించడం, ఇంధన వినియోగాన్ని నియంత్రించడం కోసం ఈవీలను ప్రోత్సహిస్తోంది. లో-స్పీడ్ స్కూటర్లు సాధారణంగా కాలనీలు, పట్టణ ప్రాంతాలు, చిన్న దూరాల ప్రయాణాలకు ఉపయోగపడతాయి. వీటి వేగం తక్కువగా ఉండటంతో ప్రమాదాల అవకాశం కూడా తక్కువగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ప్రజలు సులభంగా ఈ వాహనాలను ఉపయోగించేందుకు లైసెన్స్ నిబంధనలను సడలించింది.

**లైసెన్స్ లేకున్నా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి**

డ్రైవింగ్ లైసెన్స్ అవసరం లేదని చెప్పడం వల్ల ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదని కాదు. ఎలక్ట్రిక్ స్కూటర్ అయినా, ఇతర వాహనం అయినా రోడ్డు భద్రతా నియమాలు అందరికీ ఒకేలా వర్తిస్తాయి. ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, అతివేగంగా నడపకపోవడం, రోడ్డు భద్రతా నిబంధనలను పాటించడం వంటివి కచ్చితంగా పాటించాల్సిందే.



# బీజేపీ జాతీయ అధ్యక్షుడి హనుమకొండ పర్యటనలో ఉద్రిక్తత..







### 'గో బ్యాక్' ఫ్లెక్సీలతో కాంగ్రెస్ నిరసన

**హనుమకొండ, 29 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

బీజేపీ జాతీయ అధ్యక్షుడి హనుమకొండ పర్యటన సందర్భంగా రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. హనుమకొండలోని కాళోజి జంక్షన్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. హనుమకొండ జిల్లా ఆర్టీఏ సభ్యుడు, కాంగ్రెస్ నాయకుడు సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు "నితిన్ నబీన్ గో బ్యాక్", "రాజీ పడిన ప్రధాని మోదీ", "విద్యార్థుల నినాదం" వంటి ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగానే ఈ నిరసన చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడి పర్యటన సందర్భంగా కొందరు ఎన్ఎస్‌యూఐ నాయకులు పలుమార్లు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, పోలీసులు తగిన చర్యలు తీసుకోకుండా మౌనంగా వ్యవహరించారని ఆయన విమర్శించారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు నిరసనకు దిగే అవకాశముందని ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చినా, ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. వరంగల్ పోలీసుల నిర్లక్ష్యంపై కేంద్ర నిఘా వర్గాలు కూడా ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో హనుమకొండలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఒకవైపు కాంగ్రెస్ నిరసనలు, మరోవైపు బీజేపీ విమర్శలతో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు పరిస్థితిని అదుపులో ఉంచేందుకు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# పేదల ఆరోగ్య రక్షణకు సీఎం సహాయ నిధి అండ..





### రూ.73.20 లక్షల విలువైన 119 చెక్కుల పంపిణీ

**హనుమకొండ 29 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో కీలకంగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. హనుమకొండ రాంనగర్‌లోని తన నివాసంలో సోమవారం రూ.73,20,100 విలువైన మొత్తం 119 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అనారోగ్యంతో చికిత్స కోసం భారీ వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక అండగా నిలుస్తోందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధికి అధిక నిధులు కేటాయిస్తూ, గతంతో పోలిస్తే మరింత ఎక్కువ మందికి ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాలను ఎక్కడా ఆపకుండా కొనసాగిస్తోందన్నారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. చెక్కుల పంపిణీ అనంతరం ప్రజల నుంచి వినతులు, విజ్ఞప్తులను కొండా మురళీధర్ రావు స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఓర్పుగా విన్న ఆయన, సంబంధిత శాఖల అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని కొండా మురళీధర్ రావు స్పష్టం చేశారు.

# నూతన కమిషనరేట్ భవన నిర్మాణానికి సన్నాహాలు..

### పాత భవనాల తొలగింపుపై పోలీస్ కమిషనర్ సమీక్ష

**వరంగల్, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో నూతన కమిషనరేట్ భవన నిర్మాణానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. నూతన కమిషనరేట్ భవనం పరిసరాల్లో ఉన్న పాత భవనాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్, ప్రస్తుతం ఆ భవనాల్లో కొనసాగుతున్న వివిధ విభాగాల కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వస్తే వాటి కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై అధికారులతో సవివరంగా చర్చించారు. ప్రజలకు అందుతున్న పోలీసు సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని, కార్యాలయాల తరలింపు ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పాత భవనాల తొలగింపు, నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు, శాఖల మధ్య సమన్వయం, భద్రతా చర్యలపై కూడా అధికారులతో చర్చించి తగిన సూచనలు చేశారు. ఈ సమీక్షలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు సురేంద్ర, అంతయ్య, ఆర్ఐలు శ్రీధర్, సతీష్, స్పర్జన్ రాజ్, శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యను వ్యాపారంగా మార్చితే కఠిన చర్యలు తప్పవు





### ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ
### వరంగల్‌ను విద్యా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం
### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ, 29 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోపిడీ చేసే ప్రైవేట్ విద్యాసంస్థలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ కాస్మోటిక్ ఛార్జీలు, పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర పేర్లతో అధిక ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సోమవారం హనుమకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మార్కాజీ)లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు), ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో తెలుగు అకాడమీ ఛైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ కూడా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రజల మొదటి ఎంపికగా మారేలా విద్యా ప్రమాణాలను మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలను ఒక కుటుంబంగా భావించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి నెల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల పురోగతి, హాజరు, ప్రవర్తన, విద్యా ఫలితాలపై సమీక్షించాలని ఆదేశించారు. హనుమకొండలోని చారిత్రక ప్రభుత్వ పాఠశాలల్లో చదివి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులను పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని సూచించారు. వారి సహకారంతో మౌలిక వసతులు, విద్యా నాణ్యతను మరింత మెరుగుపర్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అదనపు తరగతి గదుల అవసరం, గ్రీన్ బోర్డులు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, ఉపాధ్యాయుల కొరత, సిబ్బంది సర్దుబాటు, బెంచీలు, డెస్కులు, బాలికల ప్రత్యేక మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, యూరినల్స్ మరమ్మతులు, స్టాఫ్ రూమ్‌లు, విద్యార్థుల చేరికలు, హాజరు శాతం, విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలు, క్రీడా సామగ్రి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల లభ్యత వంటి అన్ని అంశాలపై పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని సూచించారు. ఆ నివేదికలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. "బడిబాట" కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, యంగ్ ఇండియా విద్యార్థి కిట్లు అందించడంతో పాటు అల్పాహార పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం, హాజరు, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపడం సహించబోమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశం అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి "యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్లు" పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. విష్ణు రెడ్డి, మాజీ కార్పొరేటర్ అబూబకర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, హనుమకొండ, కాజీపేట మండల విద్యాశాఖ అధికారులు నెహ్రూ నాయక్, మనోజ్ కుమార్, జీసీడీవో సుమదేవి, ఆర్వీఎం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి, ఏఈ అజీజ్ ఖాన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సీసీటీవీల ఏర్పాటుతోనే నేరాల నియంత్రణ సాధ్యం

### పోలీస్-ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే శాంతిభద్రతల పరిరక్షణ
### హసన్‌పర్తి నూతన సర్పంచులను సన్మానించిన ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్





**హసన్‌పర్తి, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

గ్రామాల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికైన హసన్‌పర్తి మండల నూతన సర్పంచులు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌ను మర్యాదపూర్వకంగా సందర్శించిన సందర్భంగా వారికి పోలీస్ శాఖ తరఫున ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు ప్రజల భద్రతకు కూడా సర్పంచులు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో నేరాలను ముందుగానే అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాలు గ్రామ భద్రతకు కళ్లుగా పనిచేస్తాయని, చోరీలు, దాడులు, గొడవలు, ఇతర నేరాలను నివారించడంలో వాటి పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి గ్రామంలోని ప్రధాన కూడళ్లు, గ్రామ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సర్పంచులకు సూచించారు. సీసీటీవీల ఏర్పాటు వల్ల నేరాలను అరికట్టడంతో పాటు నేరాలకు పాల్పడిన వారిని వేగంగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని వివరించారు. అదేవిధంగా గ్రామాల్లో జూదం, బెల్ట్ షాపులు, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, ఇతర అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లోకి వచ్చే అనుమానాస్పద వ్యక్తులు, గుర్తు తెలియని వాహనాలు లేదా అనుమానాస్పద సంఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజల సహకారం ఉంటే నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, పోలీసులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల నూతన సర్పంచులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఎన్. శ్వేత ఐపీఎస్

### రాష్ట్రవ్యాప్తంగా ఐపీఎస్ అధికారుల బదిలీలు -- సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, 29 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**



రాష్ట్ర ప్రభుత్వం సోమవారం భారీ స్థాయిలో ఐపీఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. ఈ బదిలీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్‌ను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో 2012 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి ఎన్. శ్వేతను వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నియమించింది. ప్రస్తుతం ఎన్. శ్వేత హైదరాబాద్ నార్త్ రేంజ్ జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పరిపాలనా సామర్థ్యంతో ఆమెకు మంచి గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ బాధ్యతలను ఆమెకు అప్పగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్, హనుమకొండ జిల్లాలతో పాటు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతాలు ఉండటంతో పోలీసింగ్‌కు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాలపై కొత్త కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించే అవకాశాలు ఉన్నాయని పోలీసు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇదిలా ఉండగా, వరంగల్ పోలీస్ కమిషనర్‌గా సన్ ప్రీత్ సింగ్ తన పదవీకాలంలో పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. నేరాల నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజలకు చేరువయ్యే పోలీసింగ్, సాంకేతికత ఆధారిత దర్యాప్తు వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పలు కీలక కేసులను ఛేదించడంతో పాటు ప్రజల్లో పోలీసులపై విశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారు. సన్ ప్రీత్ సింగ్‌ను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా నియమించడం ఆయన సేవలకు గుర్తింపుగా భావిస్తున్నారు. ఇక వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న ఎన్. శ్వేత నాయకత్వంలో పోలీసింగ్ మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని అధికారులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన తాజా బదిలీ ఉత్తర్వులతో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు కొత్త నాయకత్వం లభించగా, త్వరలోనే ఎన్. శ్వేత బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆమె బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీసు శాఖలో పలు పరిపాలనా మార్పులు, నేర నియంత్రణకు సంబంధించిన కార్యాచరణపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అదనపు డీసీపీ రవికి ఘన వీడ్కోలు

### పనితీరు అభినందనీయం.. సిబ్బంది సమస్యల పరిష్కారంలో ప్రత్యేక గుర్తింపు: సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో అడిషనల్ డీసీపీ (అడ్మిన్)గా సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందుతున్న అడిషనల్ డీసీపీ రవికి పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. స్థానిక కేయూసీ ప్రాంతంలోని వి.యం. కళ్యాణ వేదికలో పరిపాలన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందుతున్న అధికారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, అడిషనల్ డీసీపీ రవి పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో బాధ్యతాయుతంగా పనిచేస్తూ తన సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ముఖ్యంగా పోలీసు సిబ్బందికి సంబంధించిన శాఖాపరమైన సమస్యలపై వెంటనే స్పందించి, వాటి పరిష్కారం కోసం చొరవ చూపుతూ సిబ్బందికి సత్వర న్యాయం జరిగేలా కృషి చేశారని తెలిపారు. అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడం ఆయన ప్రత్యేకత అని ప్రశంసించారు. పోలీస్ శాఖ అభివృద్ధికి, పరిపాలనా వ్యవస్థ బలోపేతానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఏఓ సంపత్ కుమార్, సూపరింటెండెంట్లు రమేష్, యాకుబ్ బాబా, సంధ్య, వహీద్, గిరి, పూజితతో పాటు సీపీ కార్యాలయ సిబ్బంది పాల్గొని అడిషనల్ డీసీపీ రవికి ఘనంగా వీడ్కోలు పలికి శుభాకాంక్షలు తెలిపారు.



## జీడబ్ల్యూఎంసీ నూతన కమిషనర్‌గా టి. వెంకన్న బాధ్యతల స్వీకరణ

**వరంగల్, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) నూతన కమిషనర్‌గా నియమితులైన టి. వెంకన్న సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జీడబ్ల్యూఎంసీ అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిషనర్‌కు ఆత్మీయ స్వాగతం పలికిన అధికారులు, ఉద్యోగులు ఆయన నాయకత్వంలో నగర అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్ టి. వెంకన్న సంబంధిత అధికారులతో సంక్షిప్తంగా సమావేశమై నగరంలోని పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, పెండింగ్ అభివృద్ధి పనులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీకి చెందిన పలువురు ఉన్నతాధికారులు, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొని నూతన కమిషనర్ టి. వెంకన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 4న ఖమేనీ అంత్యక్రియలు

**న్యూఢిల్లీ,జూన్29(జై భీమ్ న్యూస్):**

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు భారత్ తరఫున విదేశాంగ శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా హాజరుకానున్నట్టు సమాచారం. మంత్రి పబిత్రతో పాటు బిహార్ గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ కూడా వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అయతొల్లా ఖమేనీ అంత్యక్రియలకు రావాలని ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇటీవల ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో భారత్ తరఫున కేంద్ర మంత్రి, బిహార్ గవర్నర్ ఇరాన్‌కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అయతొల్లా జన్మస్థలమైన మష్హాద్ నగరంలోనే జులై 4న ఆయన అంత్యక్రియలను నిర్వహించనున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు ఫిబ్రవరి 28న దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. తొలి రోజు జరిగిన దాడిలోనే ఖమేనీ కన్నుమూశారు. దాదాపు 36 ఏళ్ల పాటు ఆయన ఇరాన్‌ను ముందుండి నడిపించారు. ఖమేనీ స్మృత్యర్థం కోమ్ నగరంలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖమేనీ అంత్యక్రియలపై తొలి నుంచీ కొంత సందిగ్ధత నెలకొంది. జూన్‌లో అంత్యక్రియలు పూర్తవుతాయని మొదట్లో వార్తలు వెలువడ్డాయి. అయితే, జులైలో ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రభుత్వ మీడియా ఇటీవల ధ్రువీకరించింది.

# ఎస్ఆర్ విద్యాసంస్థల ఫీజుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి


**పేద, మధ్యతరగతి విద్యార్థులపై అదనపు రుసుముల భారం మోపుతున్నారంటూ ఆల్ ఇండియా స్టూడెంట్ జేఏసీ ఆరోపణ**
**అక్రమాలు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**హన్మకొండ, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల నుంచి ట్యూషన్ ఫీజులతో పాటు వివిధ పేర్లతో అదనపు రుసుములు వసూలు చేస్తూ తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నారంటూ ఎస్ఆర్ విద్యాసంస్థల యాజమాన్యంపై ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ శాఖలు సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు తమకు అందాయని తెలిపారు. ట్యూషన్ ఫీజులతో పాటు క్యాంటీన్ ఫీజు, కాషన్ డిపాజిట్, హాట్ వాటర్, దోబీ తదితర పేర్లతో అదనపు రుసుములు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా క్యాంపస్‌ల నిర్వహణ, అకాడమీల పేర్లతో అక్రమ వసూళ్లు, వివిధ సొసైటీల పేరుతో ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై ఉన్నత విద్యాశాఖ, జీఎస్టీ శాఖ, ఆదాయపు పన్ను శాఖతో పాటు సంబంధిత అన్ని ప్రభుత్వ విభాగాలు సంయుక్తంగా విచారణ చేపట్టాలని కోరారు. ఆర్థిక లావాదేవీలు, పన్నుల చెల్లింపులు, ఫీజుల వసూళ్లు, అకౌంటింగ్ విధానాలను సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యారంగంలో పారదర్శకత అత్యంత అవసరమని, విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్యను సేవా రంగంగా కాకుండా వ్యాపారంగా మార్చి అధిక ఫీజులతో విద్యార్థులపై భారం మోపే సంస్థలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ బుర్ర సంజయ్ కుమార్ హనుమకొండ జిల్లాలో పర్యటించనున్నట్లు అమ్మ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం, వివిధ విద్యార్థి సంఘాలతో సమావేశాలు నిర్వహించడం, అనంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు రాజు, రాకేష్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లిన బాలుడిపై బండరాయి కూలి దుర్మరణం




**హన్మకొండ, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం అరేపల్లి శివారులోని కుమ్మరికుంట చెరువు వద్ద సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ బాలుడు బండరాయి కూలిపడి దుర్మరణం చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, అరేపల్లి గ్రామానికి చెందిన కామెరా కృష్ణతేజ (16) చేపల వేట కోసం కుమ్మరికుంట చెరువుకు వెళ్లాడు. చెరువు వద్ద ఉన్న పెద్ద బండరాయి పక్కన కూర్చొని చేపలు పడుతుండగా, అకస్మాత్తుగా ఆ భారీ బండరాయి కూలిపడి అతనిపై పడింది. ఈ ఘటనలో కృష్ణతేజ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించగా, అప్పటికే బాలుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

# భవనం గోడకూలి మగ్గురు కార్మికుల మృతి

**జైపూర్,జూన్29(జై భీమ్ న్యూస్):**

రాజస్థాన్ జైపుర్‌లోని చందవాజీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ భవనం గోడ అకస్మాత్తుగా కూలిపోవడంతో ముగ్గురు కార్మికులు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. కాగా.. కూలీలతో సహా 12 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుపోయి ఉంటారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బేస్మెంట్‌లో ఎస్‌టీపీ ఎ÷-లాంట్ నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో గోడ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు శిథిలాల్లో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు అధికారులు. శిథిలాల్లో చిక్కుకున్న మరి కొందరు కార్మికుల కోసం రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. స్థానిక జిల్లా కలెక్టర్ సందేశ్ నాయక్ సహా ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవాన్ని జయప్రదం చేయాలి



## జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడిలో జరిగే మహోత్సవానికి భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ నాయకుల పిలుపు

**హన్మకొండ జిల్లా/అంబాల, జూన్ 29 (జై భీమ్ న్యూస్)**

మాదిగ సమాజ చరిత్ర, ఆత్మగౌరవం, సామాజిక న్యాయ పోరాటాలకు చిరస్థాయిగా నిలిచే మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) నాయకులు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో సోమవారం ఆల్ ఇండియా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కన్వీనర్ కుమ్మరి నాగేశ్వరరావు మాదిగ ఆధ్వర్యంలో మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవ కరపత్రాన్ని ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో జూలై 7న మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవానికి సుమారు 50 వేల మంది హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. మాదిగల వర్గీకరణ సాధన కోసం సాగిన సుదీర్ఘ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన మహేష్ మాదిగ, దామోదర్ మాదిగ, సురేందర్ మాదిగ, భారతక్క మాదిగతో పాటు అమరులైన ఉద్యమకారులందరికీ ఘన నివాళిగా ఈ పుణ్యక్షేత్ర నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. వారి త్యాగాలు మాదిగ జాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, భావితరాలకు ఉద్యమ స్ఫూర్తిని అందించే చారిత్రక కేంద్రంగా ఈ పుణ్యక్షేత్రం నిలవాలని ఆకాంక్షించారు.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా, మండలం, గ్రామం నుంచి మాదిగ సమాజానికి చెందిన ప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జూలై 7న ఈదుమూడికి తరలివచ్చి శంకుస్థాపన మహోత్సవాన్ని చారిత్రాత్మక విజయంగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. మాదిగ సమాజ ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక న్యాయ సాధన సంకల్పాన్ని దేశానికి చాటిచెప్పే మహోత్సవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు ఆశీర్వాదం మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల సమ్మయ్య మాదిగ, జిల్లా కో-కన్వీనర్ జేరిపోతుల శంకర్, కమలాపూర్ మండల కన్వీనర్ జేరిపోతుల యాదగిరి మాదిగ, కో-కన్వీనర్ కుమ్మరి ఏలియా మాదిగ, జే. అరుణ్, కుమ్మరి లింగయ్య, కుమ్మరి కుమారస్వామి, కుమ్మరి ఐలయ్య, రాసపల్లి కుమారస్వామి, మాట్లా అనిల్, గోల్కొండ అశోక్ మాదిగతో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సీఐల నుంచి డీఎస్పీలుగా పదోన్నతి పొందిన 36 మంది అధికారులకు పోస్టింగ్‌లు

**నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలి: డీజీపీ సి.వి. ఆనంద్**



**హైద్రబాద్, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ పోలీసు శాఖలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) హోదా నుంచి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) హోదాకు పదోన్నతి పొందిన 36 మంది అధికారులకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, యూనిట్లలో పోస్టింగ్‌లు కల్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్, డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పదోన్నతి పొందిన అధికారులను అభినందించిన డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదని, అంతకుమించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించే అవకాశమని అన్నారు. రాష్ట్ర పోలీసు శాఖ తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి అధికారి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసు అధికారులుగా సేవలందించాలని, ప్రజల సమస్యలను సత్వరమే గుర్తించి చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించాలని డీజీపీ పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడం, ప్రజలతో సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడం వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. డీఎస్పీ హోదాలో తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని మరింత పెంచేలా ఉండాలని, ఉన్నతాధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శించాలని డీజీపీ పేర్కొన్నారు. ప్రజల భద్రత, సంక్షేమమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అంకితభావంతో పనిచేసే అధికారులకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. కాగా, సీఐల నుంచి డీఎస్పీలుగా పదోన్నతి పొందిన ఈ 36 మంది అధికారులకు ప్రస్తుతం లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాల్లో కాకుండా పోలీసు శాఖలోని ఇతర ప్రత్యేక విభాగాలు, యూనిట్లలో పోస్టింగ్‌లు కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేసి పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని ఉన్నతాధికారులు ఆకాంక్షించారు.

# సిఎం రేవంత్‌తో రాజు కొండా భేటీ

**హైదరాబాద్,జూన్29(జై భీమ్ న్యూస్):**

సమాచార పౌరసంబంధాలశాఖలో క్రియేటివ్ డైరెక్టర్ గా నియమితులైన రాజు కొండా సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం సమాచారశాఖలో ఆయన సేవలను వినియోగించుకునేందుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మూడేళ్ల పాటు ప్రభుత్వానికి సేవలు అందించనున్నారు. తన నియామకానికి సహకరించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**హన్మకొండ, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**




భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లకు సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, వివరాల నమోదు వంటి అన్ని ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధ్రువీకరించాలని సూచించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ, రాజకీయ పార్టీలతో సమన్వయం కొనసాగిస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి హనుమకొండ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని వివరించారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వేగంగా కొనసాగుతోందని, పరకాల నియోజకవర్గంలో 69 శాతం, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 47 శాతం ఫారాల పంపిణీ పూర్తయిందని చెప్పారు. మరో రెండు రోజుల్లో రెండు నియోజకవర్గాల్లోనూ వంద శాతం ఫారాల పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు. ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేస్తామని, ఫారాల పంపిణీ అనంతరం రెండో విడత బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అన్ని బీఎల్ఓలు ఫారం-6 డిక్లరేషన్‌తో ఇంటింటికీ వెళ్లి విధులు నిర్వహిస్తున్నారని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డి.ఎస్. వెంకన్న, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యాచరణ

**73వ బూత్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమం**
**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమకొండ అంబేద్కర్ రాజు**

**హనుమకొండ, 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ రాజు పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హనుమకొండ అంబేద్కర్ రాజు అధ్యక్షతన సోమవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ను హనుమకొండ 4వ డివిజన్ పరిధిలోని 73వ పోలింగ్ బూత్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్ (బీఎల్ఏ) హనుమకొండ అశోక్, ఇనుముల సందీప్, బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) చందుతో కలిసి బూత్ పరిధిలో ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. కొత్తగా ఓటు హక్కుకు అర్హులైన వారిని గుర్తించడం, అవసరమైన దరఖాస్తులు అందించడం, ఓటరు జాబితాలో పేర్ల సవరణలు, చిరునామా మార్పులు, ఇతర వివరాలకు సంబంధించిన ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ఎలాంటి అర్హుల పేరు తొలగిపోకుండా, ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించబడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజలు తమకు సంబంధించిన ఆధార్, గుర్తింపు పత్రాలు, చిరునామా ధ్రువీకరణ



పత్రాలు తదితర అవసరమైన పత్రాలను సమర్పించి ఓటరు జాబితా సవరణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. ప్రతి అర్హ ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, లేకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం, పారదర్శక పాలన, ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల హక్కులను పరిరక్షించడంలో భాగంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం



చేసేందుకు పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఇంటికి చేరుకొని ప్రజలకు అవగాహన కల్పించడం, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నాయకులు స్పష్టం చేశారు. "ప్రజలతో కాంగ్రెస్ -- ప్రజల కోసమే కాంగ్రెస్" అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మరింత చేరువై ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందని నాయకులు తెలిపారు.

# ఫార్మ్-డి పట్టభద్రుల డిమాండ్లు న్యాయమైనవే

**ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి**
**డా. ఎం. సురేష్ బాబు**

**అమరావతి 29 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

ఫార్మ్-డి (డాక్టర్ ఆఫ్ ఫార్మసీ) పట్టభద్రుల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా స్పందించి వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించాలని ఫార్మసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ ఎం. సురేష్ బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక దేశ భవిష్యత్తు తన యువత విద్యకు, వారు సంపాదించిన అర్హతలకు ఇచ్చే గౌరవంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఒక విద్యా కోర్సును ప్రవేశపెట్టడం అంటే ఆ కోర్సుకు భవిష్యత్తులో అవసరం ఉంటుందని విద్యార్థులకు హామీ ఇచ్చినట్లేనని పేర్కొన్నారు. అయితే ఆ కోర్సు పూర్తి చేసిన తర్వాత తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వేలాది మంది యువత ఆశయాలను దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. 2008లో భారత ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఫార్మ్-డి కోర్సు ద్వారా క్లినికల్ ఫార్మసీ, మెడికేషన్ మేనేజ్‌మెంట్, ఫార్మకోవిజిలెన్స్, రోగి సంరక్షణ వంటి రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన నిపుణులు తయారవుతున్నారని తెలిపారు. ఆరు సంవత్సరాలపాటు అత్యున్నత స్థాయి విద్య, ఆసుపత్రుల్లో ప్రత్యక్ష శిక్షణ పూర్తి చేసినప్పటికీ, నేటికీ వేలాది మంది ఫార్మ్-డి పట్టభద్రులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో సరైన అవకాశాలు లేకపోవడం బాధాకరమన్నారు. ఫార్మ్-డి కోర్సు చదివే విద్యార్థుల్లో ఎక్కువ మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారేనని, తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి తమ పిల్లలను చదివిస్తున్నారని గుర్తుచేశారు. అయితే కోర్సు పూర్తయ్యాక ఉపాధి లేక నిరాశలో మిగిలిపోతున్నారని చెప్పారు. ఫార్మ్-డి పట్టభద్రుల వృత్తిపరమైన బాధ్యతలను చట్టం ఇప్పటికే గుర్తించిందని డా. సురేష్ బాబు పేర్కొన్నారు. రోగులకు మందుల వినియోగంపై సలహాలు ఇవ్వడం, మెడికేషన్ థెరపీ నిర్వహణ, ఔషధ దుష్ప్రభావాల పర్యవేక్షణ, డ్రగ్ ఇన్ఫర్మేషన్ సేవలు, ఫార్మాస్యూటికల్ కేర్ వంటి అనేక కీలక బాధ్యతలు వీరి పరిధిలోనే ఉన్నాయని చెప్పారు. అయితే చట్టం గుర్తించిన ఈ పాత్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో, నియామక విధానాల్లో కనిపించకపోవడం విచారకరమన్నారు. దేశంలో యాంటీబయాటిక్ దుర్వినియోగం, ఔషధ దుష్ప్రభావాలు, దీర్ఘకాలిక వ్యాధులు, బహుళ ఔషధ వినియోగం వంటి సమస్యలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో క్లినికల్ ఫార్మసిస్టుల సేవలు అత్యంత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల్లో ఫార్మ్-డి పట్టభద్రులు ఆరోగ్య బృందంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, భారతదేశంలో చదివిన అనేక మంది విదేశాల్లో అత్యున్నత స్థాయిలో సేవలందిస్తున్నప్పటికీ స్వదేశంలో మాత్రం అవకాశాల కోసం ఎదురుచూడాల్సి రావడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, బోధనా ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ కేంద్రాల్లో క్లినికల్ ఫార్మసిస్టు పోస్టులను సృష్టించాలని డిమాండ్ చేశారు. అలాగే ఫార్మకోవిజిలెన్స్, డ్రగ్ ఇన్ఫర్మేషన్ సెంటర్లు, మెడికేషన్ సేఫ్టీ కార్యక్రమాలు, ప్రజారోగ్య సేవల్లో ఫార్మ్-డి పట్టభద్రులకు తగిన స్థానం కల్పించాలని కోరారు. ఫార్మ్-డి పట్టభద్రులు ఎలాంటి ప్రత్యేక హక్కులు కోరడం లేదని, తాము చదివిన విద్యకు తగిన గౌరవం, చట్టం గుర్తించిన వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించే అవకాశం మాత్రమే కోరుతున్నారని డా. సురేష్ బాబు స్పష్టం చేశారు. విద్యార్థుల ఆశలు, తల్లిదండ్రుల త్యాగాలు, ప్రజారోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇక ఆలస్యం చేయకుండా ఫార్మ్-డి పట్టభద్రుల సమస్యలను పరిష్కరించి, వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని డా. ఎం. సురేష్ బాబు ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.




# రైతు ఆశీర్వాద సభ వాయిదా

**రైతు భరోసా పంపిణీ తరువాత రైతు ఆశీర్వాద సభ**
**వరుణుడు కూడా కరుణించడం ఆనందదాయకం**
**డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**ఖమ్మం,జూన్29(జై భీమ్ న్యూస్) :**

ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కూడా కరుణించడాని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భారీ వర్షాల కారణంగా ఈ నెల 30న తలపెట్టిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సభా ప్రాంగణం అంతా బురదమయంగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కారణం వల్ల రైతులకి ప్రజలకి కాంగ్రెస్ కార్యకర్తలకి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశంతోనే సభ నిర్వహణలో మార్పులు చేసినట్లు ఆయన చెప్పుకుచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో తలపెట్టిన రైతు ఆశీర్వాద సభ ప్రాంతాన్ని సోమవారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పరిశీలన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించాలని భావించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో ఇక్కడ సభ నిర్వహించడం అందరికీ ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. తొలిరోజు ప్రారంభ సభగా అనుకున్న ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తి అయిన తర్వాత మరింత ఉత్సాహంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన తరువాత వాతావరణ శాఖ నివేదికలను అనుసరించి ముఖ్యమంత్రి, కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. సభ నిర్వహణ తేదీలపై ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే వాతావరణ శాఖ నుంచి వారం రోజుల ముందస్తు అంచనాలను తీసుకుంటుందని ఆయన అన్నారు. జులై నెల 3, 4 తేదీల వరకు వర్షాలు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు మరో వారం రోజుల వాతావరణ సమాచారాన్ని సేకరించాలని ఆదేశించాం. వాతావరణ పరిస్థితిని బట్టి ఈ సభను వచ్చే 6, 7 లేదా 8వ తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తెపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయిలతో పాటు జిల్లాలోని శాసనసభ్యులంతా సమన్వయంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న మిగతా ఎమ్మెల్యేలు, ప్రజలు, రైతాంగ సోదరులు ఈ సభకు తరలిరావడానికి భారీ ఉత్సాహాన్ని చూపిస్తున్నారని, ప్రజలు ఊహించని రీతిలో ఈ సభ అత్యంత విజయవంతం కాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నిధులు సిద్ధం.. జూన్ 30 నుంచే వానాకాలం రైతు భరోసా పంపిణీ

**రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు.. జులై 15లోపు పూర్తి జమ లక్ష్యం**




**హైద్రాబాద్, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా పెట్టుబడి సాయం పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జూన్ 30 నుంచి ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ వేదికగా రైతుల ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియను ప్రారంభించనుంది. ఎకరాకు రూ.6 వేల చొప్పున అర్హులైన రైతులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనుంది. ఈ పథకం అమలు కోసం ఆర్థిక శాఖ ఇప్పటికే రూ.9 వేల కోట్ల నిధులను సిద్ధం చేసినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది రైతులు, కోటి 50 లక్షల ఎకరాలకు ఈ సాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. జులై 15 నాటికి అర్హులైన రైతులందరి ఖాతాల్లో పూర్తిస్థాయిలో నగదు జమ అయ్యేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. రైతు భరోసా నిధులు, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, ఆసరా పింఛన్లు, ఉద్యోగుల బకాయిల చెల్లింపులతో జులై మొదటి రెండు వారాల్లో బ్యాంకుల్లో నగదు లావాదేవీలు భారీగా పెరిగే అవకాశం ఉండటంతో, నగదు కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో బ్యాంకుల్లో తగినంత నగదు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)కి లేఖ రాసినట్లు తెలిసింది. అలాగే రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు స్థానిక బ్యాంకు ప్రతినిధులకు కూడా తగిన సూచనలు జారీ చేసినట్లు సమాచారం. ఇక రైతు భరోసాతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బకాయిల చెల్లింపుల కోసం కూడా ప్రభుత్వం రూ.2 వేల కోట్లను ప్రత్యేకంగా కేటాయించింది. ఉద్యోగుల ఏరియర్లు, పెండింగ్ బిల్లులను జులై నెలలోనే విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. సాధారణ నెలవారీ జీతాలు, పెన్షన్ల కోసం సుమారు రూ.6 వేల కోట్లు, రైతు భరోసా, ఉద్యోగుల బకాయిలు, ఇతర సంక్షేమ పథకాలతో కలిపి జులై నెలలోనే దాదాపు రూ.20 వేల కోట్ల వ్యయం ఉండనున్నట్లు ఆర్థిక శాఖ అంచనా వేసింది. ఈ భారీ వ్యయాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఆర్‌బీఐ నుంచి సుమారు రూ.11,500 కోట్ల రుణం సమీకరించడంతో పాటు రాష్ట్ర సొంత ఆదాయ వనరులను కూడా వినియోగించి అవసరమైన నిధులను సమకూర్చనున్నట్లు సమాచారం. రైతులకు వానాకాలం సాగు ప్రారంభ దశలోనే పెట్టుబడి సాయం అందించడం ద్వారా వ్యవసాయ పనులు వేగవంతం కావడంతో పాటు ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జులై 15 నాటికి రైతు భరోసా నిధుల పంపిణీ పూర్తిచేసి అర్హులైన ప్రతి రైతు ఖాతాలో సాయం జమ చేయడమే లక్ష్యంగా అధికారులు కార్యాచరణ కొనసాగిస్తున్నారు.

# ఓటరు సవరణ ప్రక్రియపై ప్రత్యేక నిఘా..

**హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'వార్ రూమ్' పరిశీలన**
**ఎస్ఐఆర్ కార్యక్రమం అమలుపై సమీక్ష..**
**ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**

**హన్మకొండ, 29 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేందుకు హనుమకొండ బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక 'వార్ రూమ్' ను సోమవారం టీపీసీసీ పార్లమెంట్ కోఆర్డినేటర్ నజీర్, అసెంబ్లీ కోఆర్డినేటర్ పల్లె శ్రీనివాస్ గౌడ్, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సంయుక్తంగా సందర్శించి పరిశీలించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచనల మేరకు ఏర్పాటు చేసిన ఈ వార్ రూమ్‌లో జరుగుతున్న కార్యకలాపాలను వారు సమీక్షించారు. డా. గోదా విష్ణు రెడ్డి నాయకత్వంలో ఈ కేంద్రం నిరంతరం పనిచేస్తూ, నియోజకవర్గ పరిధిలోని మొత్తం 244 పోలింగ్ బూత్‌ల బూత్ లెవల్ ఏజెంట్లతో (బిఎల్ఎ) ప్రతిరోజూ ఫోన్ ద్వారా సమన్వయం కొనసాగిస్తూ, ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షిస్తోంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలోని తప్పుల సవరణ, ఒకే కుటుంబంలో నమోదైన బహుళ ఓట్ల పరిశీలన, ఇతర సాంకేతిక లోపాల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అన్ని స్థాయిల్లో జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఏలు అందిస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రోడీకరించి, ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఈ వార్ రూమ్ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్ రూమ్ ఇన్‌ఛార్జీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## 'జై భీమ్' కాంబో రిపీట్.. కేజీఎఫ్ నిర్మాతతో సూర్య కొత్త సినిమా





తమిళ స్టార్ హీరో సూర్య మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. విమర్శకుల ప్రశంసలు పొందిన 'జై భీమ్' తర్వాత ఆయన మరోసారి దర్శకుడు టీజే జ్ఞానవేల్‌తో జతకట్టారు. 'కేజీఎఫ్', 'కాంతార', 'సలార్' వంటి పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్లను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండడం విశేషం. ఈ సినిమా ముహూర్తపు వేడుకను సోమవారం (జూన్ 29) చెన్నైలో ఘనంగా నిర్వహించారు. సూర్య, హోంబలే ఫిల్మ్స్ కాంబినేషన్‌లో ఇదే తొలి చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో సూర్య సరసన హీరోయిన్‌గా కయాదు లోహర్ నటిస్తోంది. సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ఎస్.ఆర్. కతిర్ సినిమాటోగ్రాఫర్‌గా, ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా పనిచేయనున్నారు. కమర్షియల్ అంశాలతో కూడిన ఒక పవర్‌ఫుల్, గ్రిట్టి డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఇటీవలే రజనీకాంత్‌తో 'వెట్టైయాన్' సినిమాను తెరకెక్కించిన జ్ఞానవేల్, వెంటనే సూర్యతో ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. ఈ సందర్భంగా హోంబలే ఫిల్మ్స్, సూర్య మూడు దశాబ్దాల సినీ ప్రస్థానాన్ని, సినిమాల ఎంపికలో ఆయన నిర్భయ వైఖరిని ప్రశంసించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే శక్తివంతమైన, అర్థవంతమైన కథలను అందించాలన్నదే తమ ఉమ్మడి లక్ష్యమని నిర్మాత విజయ్ కిరగందూర్ పేర్కొన్నారు. ఇటీవలే 'కరుప్పు' చిత్రంతో విజయం అందుకున్న సూర్య, ఈ కొత్త ప్రాజెక్టుతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే ఈ సినిమా టైటిల్, విడుదల తేదీని ప్రకటించనున్నారు. కాగా, ఈ సినిమాపై హోంబలే ఫిల్మ్స్ ఓ ప్రకటన విడుదల చేసింది సూర్యతో మా ప్రయాణం.. గర్వంగా ఉంది: హోంబలే ఫిల్మ్స్ "ఇది ఆయన నిర్మించుకున్న కెరీర్. ఫ్రేమ్ ఫ్రేమ్‌కూ, సినిమా సినిమాకూ, ఫైట్ ఫైట్‌కూ తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సృష్టించుకున్నారు. ఎన్నో నిజ జీవితాల బరువును మోసే పాత్రలలో జీవించారు. ఆయన కెరీర్ ప్రతీసారీ సౌకర్యాన్ని కాదని, ధైర్యాన్ని ఎంచుకుంది. మూడు దశాబ్దాలుగా తెరపై సత్యాన్ని ఆవిష్కరిస్తూ, తెర వెనుక కోట్లాది హృదయాలను గెలుచుకున్నారు. ఈ తరం అత్యంత నిర్భయ నటుడు, ఇప్పుడు తన కెరీర్‌లోనే అత్యంత భారీ వేదికపైకి అడుగుపెడుతున్నారు. అలాంటి నటుడితో సినిమా చేసే అవకాశం మాకు దక్కింది. హోంబలే ఫిల్మ్స్ తరఫున 'ది వన్ - సూర్య'కు మేము గర్వంగా స్వాగతం పలుకుతున్నాము. సూర్య గారితో మా ఈ ప్రయాణం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఆయన నటన, మా నిర్మాణ విలువలు కలిసి ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందిస్తాయని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాము. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రష్మిక చేతి ముద్రలతో దర్శకుడి షర్ట్.. 'మైసా' నుంచి క్రేజీ అప్డేట్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న రవీంద్ర పుల్లే తాజాగా సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. రష్మిక చేతి ముద్రలతో ఉన్న ఓ షర్ట్‌ను ధరించిన ఫొటోను షేర్ చేస్తూ.. "మైసాతో సంతకం చేయించుకున్నా. రక్తపు మరకలు రాబోతున్నాయి" అని వ్యాఖ్యానించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. దర్శకుడి పోస్ట్‌పై రష్మిక కూడా సరదాగా స్పందించారు. "మనం ఈ అందమైన కళలో కొంచెం రక్తం, పసుపు కూడా కలిపి ఉండాల్సింది! తర్వాతిసారి కచ్చితంగా చేద్దాం" అని కామెంట్ చేశారు. నిర్మాణ సంస్థ అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సైతం "మట్టిలో సంతకం.. రక్తంతో జ్ఞాపకం. 'మైసా' షూటింగ్ లో ఉంది. మునుపెన్నడూ చూడని రీతిలో భావోద్వేగాలను, ధైర్యాన్ని తెరపైకి తీసుకువస్తున్నాం. 2026లో సినిమా థియేటర్లలోకి వస్తుంది" అని ప్రకటించింది. ఈ చిత్రంలో రష్మిక ఓ గిరిజన యువతిగా కనిపించనున్నారు. ఈ పాత్రకు శారీరక దృఢత్వంతో పాటు భావోద్వేగాలను పండించే నటన కూడా ఎంతో అవసరం. అందుకే ఈ సినిమాలోని భారీ యాక్షన్ సన్నివేశాల కోసం రష్మిక తీవ్రంగా శ్రమించారు. థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంప్‌లో ఆమె రోజుకు 8 గంటలకు పైగా కఠినమైన స్టంట్స్, పోరాట విద్యల్లో శిక్షణ పొందారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ ఈ సినిమా యాక్షన్‌ను పర్యవేక్షిస్తున్నారు. కొద్ది నెలల క్రితం కేరళలో ఈ సినిమాకు సంబంధించిన ఓ సుదీర్ఘ షెడ్యూల్‌ను చిత్ర యూనిట్ పూర్తి చేసింది. ప్రముఖ స్టంట్ మాస్టర్ కెచా ఖంఫక్డీ నేతృత్వంలో ఈ షెడ్యూల్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించారు. ఇటీవలే ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ సారథ్యంలో ఓ పాట చిత్రీకరణ కూడా పూర్తయింది. ఈ చిత్రంలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేశ్ కీలక పాత్రలు పోషిస్తుండగా, జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.





## పవన్ కల్యాణ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన పూజా హెగ్డే..?

### అవకాశాలు తగ్గి వెనుకబడ్డ పూజా హెగ్డే

### 'ఓజీ 2'లో పూజా హెగ్డేను ఎంపిక చేసినట్టు సమాచారం

### గతంలో పవన్ సరసన ఛాన్స్ మిస్ అయిన పూజ

బుట్టబొమ్మ పూజా హెగ్డేకి కొంత కాలంగా అవకాశాలు తగ్గిన సంగతి తెలిసిందే. తాజాగా పూజా హెగ్డే బంపర్ ఆఫర్ కొట్టేసినట్టు ఫిలిం నగర్ టాక్. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన ఛాన్స్ కొట్టేసినట్టు వార్తలు వస్తున్నాయి. పవన్, దర్శకుడు సుజీత్ కాంబినేషన్లో వచ్చిన 'ఓజీ' సినిమా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'ఓజీ 2' తెరకెక్కబోతోంది. ఈ సినిమాలో పూజా హెగ్డేను తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే పూజ లక్కీ ఛాన్స్ కొట్టేసినట్టే. గతంలోనే పవన్, పూజా హెగ్డే కాంబినేషన్ సెట్ అవ్వాల్సింది కానీ... కానీ, డేట్స్ సమస్య కారణంగా ఆగిపోయింది. హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్', క్రిష్ జాగర్లమూడి ప్రాజెక్టలలో మొదట పూజా పేరు వినపడినా వర్కవుట్ అవ్వలేదు. ఒకవేళ ఇప్పుడు 'ఓజీ 2' వార్త నిజమైతే... వరుస ఫెయిల్యూర్స్‌తో సైలెంట్ అయిన పూజా హెగ్డేకు, ఈ మెగా ప్రాజెక్ట్ ఒక స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ లా మారబోతోంది.

# అంత్యక్రియలు సర్కస్‌లా మారాయి.. రాధిక శరత్‌కుమార్ ఆవేదన

ప్రియమైన వ్యక్తిని చివరిసారి చూసే క్షణాలు జీవితంలో ఎంతో భావోద్వేగంగా ఉంటాయి. అలాంటి సమయంలో ప్రశాంత వాతావరణం ఉండాల్సిందిపోయి గందరగోళం నెలకొనడం బాధాకరమని ప్రముఖ నటి రాధికా శరత్‌కుమార్ అన్నారు. దర్శకుడు కె. భాగ్యరాజ్ అంత్యక్రియల సందర్భంగా ఎదురైన పరిస్థితులపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భాగ్యరాజ్‌కు నివాళు లర్పించేందుకు వచ్చిన వారి రద్దీతో అంత్యక్రియల వాతావరణం మారిపోతోందని రాధిక ఆవేదన వ్యక్తం చేశారు. దుఃఖించాల్సిన ప్రదేశం సర్కస్‌లా మారిందని వ్యాఖ్యానించారు. మనలో ఈ నిర్లక్ష్య ధోరణి ఎప్పుడు వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులు బాధను పంచుకునే సమయంలో వారికి గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం, సినీ పరిశ్రమ కలిసి చర్యలు తీసుకోవాలని రాధిక కోరారు. అంత్యక్రియల సమయంలో జనసమూహం, మీడియా నిర్వహణకు స్పష్టమైన ప్రొటోకాల్ రూపొందించాలని సూచించారు. మృతులకు తగిన గౌరవం దక్కేలా సమష్టి నిర్వహణ ఉండాలని విజ్ఞప్తి చేశారు. భాగ్యరాజ్ మృతిపై రాధిక సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్టు చేశారు. 50 ఏళ్ల ప్రత్యేక స్నేహానికి ఇదే చివరి వీడ్కోలు అని పేర్కొన్నారు. భాగ్యరాజ్ గొప్ప కళాకారుడు, పరిణతి చెందిన రచయిత అని కొనియాడారు. ఆయనతో ఎన్నో మధుర జ్ఞాపకాలు ఉన్నాయని చెప్పారు. తమ కుటుంబానికి ఎప్పుడూ అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులకు తీరని లోటని అన్నారు.

